


శుక్రవారం | 29 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 7

# వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కీలక సూచన**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాదులో ఉన్న మంత్రి తుమ్మల జిల్లా అధికారులకు ఫోన్లో కీలక సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వాగులు, కల్వట్లపై నీటి ప్రవాహం ఉంటే రాకపోకలు నిషేధించాలని

మిగతా 2 లో...





## గిరిజన గ్రామాల అభివృద్ధికి
# పటిష్ట కార్యాచరణ

- పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు గురువారం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం క్రింద 79 వేల 156 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుండగా,ఇందులో కేంద్ర ప్రభుత్వం 70%,రాష్ట్ర ప్రభుత్వం 30% భరిస్తాయన్నారు.ఖమ్మం జిల్లాలో 9 మండలాల పరిధిలో 35 గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం

మిగతా 2 లో...



## భారీ వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండండి :: ఎమ్మెల్యే రాగమయి

**వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగవద్దు ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజాజ్యోతి):** భారీ వర్షాల కారణంగా పట్టణంలోని వేంసూర్ రోడ్, కాకర్లపల్లి, సిద్ధారం రోడ్డు, తామర చెరువు లలో ఎగువ కురిసిన భారీ వర్షాల కారణంగా వరద నీరు రోడ్లపైకి రావటంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆయా ప్రాంతాలను,మున్సిపల్ కమిషనర్ నరసింహతో కలిసి పరిశీలించారు. జెసిబి సహాయంతో నీటిని పక్కకు మళ్ళించే విధంగా

మిగతా 2 లో...

## అధిక వర్షాలతో కూరగాయల సాగు...
# రైతులకు అపార నష్టం

- కూర గాయల సాగులో భారీ నష్టాలతో కౌలు రైతులు.

**కల్లూరు ఆగస్టు 28 ప్రజాజ్యోతి :** గత మూడు రోజుల నుండి భారీ నుంచి అతి భారీ కురుస్తున్న వర్షాలకు కల్లూరు మండల వ్యాప్తంగా అనేక పంటలు భారీగా దెబ్బతిన్నాయి మండల వ్యాప్తంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో కౌలు రైతు నాలుగెకరాలు కౌలుకు తీసుకొని దానిలో ఆర్గానిక్ పద్ధతుల్లో ప్రజలకు ఆరోగ్య రూపాన కూరగాయలు అందించాలని దృఢ సంకల్పంతో చేపట్టిన కూరగాయల సాగు గత మూడు రోజుల నుండి భారీ నుండి అతి భారీగా కురుస్తున్న వర్షాలకు విస్తున్న గాలులకు బీర సాగు పందిరి పూర్తిగా నేలమట్టమై మూడు రోజులుగా నీటిలోని బీరకాయలు నిలవ ఉండటంతో పూర్తిగా పాడైపోవటంతో చేతికొచ్చిన పంట నేల పాలు అయిందంటూ రైతు తొర్రి కొండ రాములు వాపోయారు, గత సంవత్సరం నుండి కూరగాయల సాగులో మెలకువలు నేర్చుకొని అతి ఖరీదైన విత్తనాలను సేంద్రియ ఎరువుల

మిగతా 2 లో...



## భారీ వర్షాల నేపథ్యంలో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జలమయం అయిన రోడ్లు, వంతెనలు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు
- అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077
- కొణిజర్ల మండలం లాలాపురం తీగల బంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు.ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని,యువకులు సెల్ఫీల కోసం

మిగతా 2 లో...

## వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి...)

చెరువులు కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విద్యుత్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడాలని మంత్రి తుమ్మల కీలక ఆదేశాలను జారీ చేశారు. అలాగే జిల్లా ప్రజలకు కూడా మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండండి :: ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

అప్పటికప్పుడే చర్యలు తీసుకొని ఆస్తి నష్టం గానీ, ప్రాణం నష్టం గానీ జరక్కుండా చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే అధికారుల సలహాలతో జాగ్రత్త పడాలని, ఇబ్బంది ఉంటే పునరావాసం ఏర్పాటు చేస్తామని అన్నారు. నిండిన చెరువులు,వాగులు,తడిసిన కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని,వర్షాల పట్ల జాగ్రత్త అవసరమని అన్నారు. గంగారం యానాదుల కుటుంబాలకు పునరావాసం మధుబాబు ఏర్పాటు చేయటంతో 15 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఆమె వెంట వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,ఆంగోతు రామారావు గఫార్, కొప్పుల నరేందర్ రెడ్డి, హరివిల్లు బ్రదర్స్, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు తదితరులు ఉన్నారు.

## అధిక వర్షాలతో కూరగాయల సాగు రైతులకు అపార నష్టం.

(మొదటి పేజీ తరువాయి...)

ద్వారా పంటను పండించి కూరగాయలను అందించడంలో తాను నేర్చుకున్న పద్ధతుల్లోనే సాగుచేస్తూ నాలుగు ఎకరాల పంట సాగులో బీరకాయలు, బెండకాయలు, దోసకాయలు, బుడమ దోస కాయలు, గోరుచిక్కుళ్ళు, పొద చిక్కుళ్ళు వంటి కూరగాయల సాగు చేస్తూ చేతికొస్తున్న తరుణంలో అకాల వర్షాలకు గాలులకు బీరకాయల సాగు పందిరి పూర్తిగా నేలమట్టమై నీటిలో మూడు రోజులపాటు తడిసి పాడయిపోయిన సంఘటన ఆ పంటతో పాటు దోస పంట బుడమ కాయల సైతం నీటిలో పాడైపోయి భారీ నష్టాలు రైతు కూరుకుపోయిన సంఘటన కప్పల బంధం లోని ప్రజలు పంట నష్టాన్ని చూసి చలించి పోయారు దీనిపై కల్లూరు మండలం అధికారులు జిల్లా అధికారులు తక్షణమే కూరగాయల సాగు చేస్తున్న రైతులకు అవగాహనలు కల్పించి కూరగాయల సాగులో మెలకువలను నేర్పించి కల్లూరు మండల వ్యాప్తంగా చేపట్టిన కూరగాయ సాగు రైతులకు తగు సూచనలతో పాటు విత్తనాల సబ్సిడీ తీగ సాగులో మెలకువలు నేర్పించి రైతుకు ఎదురవుతున్న అపార నష్టాన్ని తగ్గించాలని జిల్లాస్థాయి అధికారులకు నివేదికను అందించాలంటూ రైతు తన గోడును వివరించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని,పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర సమయాల్లో డయల్ 100కు,స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు.ఇప్పటికే చెరువులు,వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి...)

జరుగుతుందని అన్నారు. గ్రామాలలోని గిరిజన జనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ఇంకా ఏమేమి వసతులు కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో ఇంటారాక్ట్ అవుతూ,అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో గిరిజన జనాభాకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద పక్క ఇండ్లు,జల్ జీవన్ మిషన్ క్రింద త్రాగు నీరు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాలలో రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. పీ.ఎం. సూర్య ఘర్ పథకం క్రింద




గ్రామాలలో ఆసక్తి గల గిరిజనుల ఇంటిపై సోలార్ విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండేలా చూడాలని, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు అందించాలని, అవసరమైన చోట అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.రొటీన్ కార్యక్రమంలా కాకుండా, గిరిజనులకు కావాల్సిన సదుపాయాలు, వసతులు వారే నిర్ణయించుకొనే విధంగా వారికి సులభతరం చేయాలన్నారు. తరతరాల నుండి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వాల నుండే సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు తెలుసుకొని, నిజాయితీగా, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, అంకితభావంతో ప్రతి గిరిజనుడికి విద్య,వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో,అన్ని శాఖల సమన్వయంతో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అధికారులతో, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాల కులు ఎన్.విజయలక్ష్మీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి

- ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రత తో లక్ష్య సాధనకు కృషి చేయాలి
- సోషల్ మీడియా కు పరిమితంగా చూడాలి
- మిషన్ వాత్సల్య పీఎం కేర్స్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాలు అందించిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13 మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర 10 లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఇట్టి మొత్తం వారికి 23 సంవత్సరాల వయస్సు నిండగానే డ్రా చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇట్టి డబ్బును వృధా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధి కి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. కష్టం ఎప్పుడు వృధా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదని అన్నారు. కాలం ఎంతో విలువైనదని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదని అన్నారు.జీవితంలో ఇది సాధించాలన్న కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు.జీవితంలో అప్ అండ్ డౌన్స్ సహజమని, ఒకే రోజు అన్ని మన దగ్గరకు రావని అన్నారు. తాను 3 సార్లు సివిల్స్ పరీక్షలు రాసిన ఫలితం రాలేదని,నిరుత్సాహం చెందక,ఎక్కడ పొరపాట్లు చేసాను అని దీక్షతో పొరపాట్లు సరిదిద్దుకొని ఐఏఎస్ అయ్యానని కలెక్టర్ అన్నారు. అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించానని అన్నారు. పరాజయం నుండి,నిరంతర ప్రయత్నం తో విజయం వైపు సాగాలన్నారు.సోషల్ మీడియా నియంత్రణ తో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాదాలన్నారు.చదువును మించింది లేదని,కష్టపడి చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాలం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని,ఇప్పుడు కాలాన్ని వృధా చేసి, తర్వాత బాధపడితే ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాలం రీత్యా పిల్లలు ఎంతో ధనవంతులని, సోమరితనం వీడి, క్రమశిక్షణ తో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కల్గివుండాలని, డబ్బు ను పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. మంచిగా స్థిరపడి, ఉన్నత స్థానానికి చేరుకోవడమే, తల్లిదండ్రులకు మనం ఇచ్చే బహుమతి అని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్,ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకం లు పిల్లలకు,కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణు వందన,సంక్షేమ శాఖ అధికారులు,పిల్లలు,పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు
- ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలి
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్.




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాల పంపిణీ,అపార్ రిజిస్ట్రేషన్,ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్, మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు మొదటి జత రాని కొత్త విద్యార్థుల జాబితా, రెండవ జత రాని విద్యార్థుల వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు రెండు జతలు పంపిణీ చేసినప్పటికి ఆన్ లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని, వీటిని గుర్తించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఈ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న పాఠ్య పుస్తకాల స్టాక్ అంతర్గతంగా అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని, కొత్తగా చేరిన విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.రాబోయే సమీక్ష నాటికి ఎం.ఐ.ఎస్.కో–ఆర్డినేటర్, సి.ఆర్.పి.లు,మండల విద్యా శాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ సాంకేతిక అంశాలు పరిష్కరించి పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో పని చేయాలని, విద్యార్థుల వారీగా వివరాలు జిల్లా లాగిన్ లో నమోదు య్యేలా సీఎంఓ పర్యవేక్షించాలని అన్నారు.మండల విద్యా శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులు,విద్యార్థుల పెండింగ్ ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు.విద్యాశాఖ పరిధిలో పదోన్నతులు లభించిన ఉపాధ్యాయులు, సిబ్బంది రిలీవ్,నూతన వర్క్ ప్లేస్ జాయినింగ్ పూర్తి చేయాలని న్నారు. జిల్లాలో అవసరానికి మించి టీచర్లు ఉన్న పాఠశాల జాబితా, టీచర్ల జాబితా తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పదోన్నతులు కారణంగా ఏర్పడిన ఖాళీలలో, అవసరమున్న పాఠశాలల్లో ఈ టీచర్లను అడ్జస్ట్ చేస్తూ సెప్టెంబర్ లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఏ పిఎ ంలు, సిఆ ర్పిలు, ఏ ఎ స్ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కొబ్బరికాయల దుకాణం వేలంపాట



**కారేపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయపల్లి గ్రామపంచాయతీలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో రాబోవు దసరా పండుగ సందర్భంగా నిర్వహించు జాతరలో కొబ్బరికాయలు అమ్ముకొను షాపుకు రేపు 30వ తారీకు శనివారం రోజు వేలంపాట నిర్వహించబడని ఆలయ ధర్మకర్త పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాల చార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం జాతర సమయంలో 11 రోజుల కాల పరిమితి గాను కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొని లైసెన్స్ కొరకు ముందుగా ఒక లక్ష రూపాయలు ధరావతు చెల్లించి ఈనెల 30వ తారీకు శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించు వేలంపాటలో పాల్గొనవలసిందిగా వారు తెలిపారు. ఈ పాటలో హెచ్చు పాట దారికి కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్ముకొనే లైసెన్సు మంజూరు చేయటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పాటలో పాల్గొనదలచిన వారు ఈవోని సంప్రదించి పూర్తి సమాచారం తెలుసుకోగలరని వారు తెలిపారు.

# జోరు వాన,పొంగినవాగులు, నిండిన చెరువులు




**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలు పడటంతో పట్టణ మండలంలో వాగులు పొంగి వరదలతో చెరువులు నిండినాయి. గురువారం నాటికి తామరచెరువు అలుగు పోయటం, కొత్తూరు కాలనీలో నీరు చేరటం, సిద్ధారం రోడ్డు లో పైన కురిసిన వర్షాలకు బీటీ రోడ్ జలమయంగా మారటం, సత్తుపల్లి అన్నపురెడ్డిపల్లి రహదారి రవాణాకు అంతరాయం కలగటం,వేంసూర్ రోడ్ నీలాద్రి అర్బన్ పార్క్ వద్దమైన విపరీతమైన వరదరావడం, రాజీవ్ కాలనీలో ఓ ఇల్లు కూలింది. ఇలా వర్షాలు పడుతూ ఉండటంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పట్టణ సీఐ శ్రీహరి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తమై నష్టం వాటిల్ల కుండా చూసినారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు బాధితులకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందించారు.

# జీకే బంజారా,విఆర్ బంజారా గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు, ఆదేశాల మేరకు జీకే బంజారా, వి.ఆర్ బంజారా, గ్రామంలో ఇంటింటా తిరుగుతూ. లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. చేయడం జరిగింది. కల్యాణ లక్ష్మి చెక్కులను ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ , ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు , భీమ నాయక్ , భూక్యా లాలు , బానోత్ బాలాజీ , బోడ హత్య , పెనుగొండ రాజా , భూక్యా దేవ్ సింగ్, దుప్పటి నగేష్,ఆరంపుల బాబు, కొండలరావు, రమణ, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి):** వినాయక చవితి పర్వదిన సందర్భంగా మండల పరిధిలోని గంగారం గ్రామం లో ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) బుధవారం పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుని అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు సిద్ధించాలని ఆయన కోరారు. అనంతరం పళ్ళు,ఫలహారాలు, ప్రసాదాలు వారి దంపతుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ బాబు,సుగ్గుల బాబురావు,శ్రీరామ వెంకటేశ్వరరావు,గొర్ల అప్పి రెడ్డి,గంద్రలోకేష్ రెడ్డి గణేష్ కమిటీ బాధ్యులు ఉన్నారు.

# వినాయక చవితి పూజల్లో దేవభక్తుని కిషోర్ బాబు దంపతులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక వినాయక చవితి పర్వదినం సందర్భంగా గోపాల పురం 8వ డివిజన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సూపర్ స్టార్ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు – విజయ దంపతులు స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ నవరాత్రులలో ప్రజలందరూ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు,బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా తక్షణ చర్యలు

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య .




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని కొన్ని ప్రదేశాలలో నీరు నిల్వ కావడం జరిగింది. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య , నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని యుద్ధ ప్రాతిపదికన శుభ్రపరచి, నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే అదనపు మాన్‌పవర్ వినియోగించుకోవాలని,అవసరమున్న చోట యంత్రాలను (JCBలు) జెసిబి లు ఉపయోగించి నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.రాపర్తి నగర్ పెట్రోల్ బంక్ వద్ద నీరు నిల్వ సమస్యను పరిశీలించిన కమిషనర్ గారు, డ్రైనేజ్ పైన ఉన్న స్లాబ్‌ను తొలగించి నీరు సులభంగా పోయేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాపర్తి నగర్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న కల్వర్టులో నీరు ఓవర్‌ఫ్లో కారణంగా నిల్వ అవుతోందని గమనించిన కమిషనర్, రైల్వే అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా,అల్లిపురం రోడ్డులో ఫ్లైఓవర్ నిర్మాణ ప్రదేశంలో రోడ్డు మీద నీటి ప్రవాహం వలన వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక బారికేడ్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ వర్షాల కారణంగా ఎక్కడైనా స్నాగ్‌నెట్ ఏర్పడితే, దానిని తక్షణమే తొలగించి, అవసరమైతే JCBలను వినియోగించి శుభ్రపరచాలని ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో ప్రతి సమస్యకు వెంటనే స్పందించేలా చర్యలు కొనసాగించాలని కమిషనర్ ప్రత్యేకంగా సూచించారు.ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు ఇంజనీరింగ్ అధికారులు,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులుఅందరిపై ఉండాలి ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి ):** గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణ, మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సత్తుపల్లి చేసిన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆమెను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని కోదండ రామాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, శ్రీ ప్రసన్న గణపతి ఆలయంలో ఇంకా పలుచోట్ల ఆమె పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన వినాయక చవితి పండుగ,భక్తిశ్రద్ధలతో నిర్వహించి జాగ్రత్తగా పూజలు అందించాలని, ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై సమృద్ధిగా ఉండి, అభివృద్ధిలో ముందుండాలని కోరారు. అనేకచోట్ల ఆమె చేతుల మీదుగా భక్తులకు ఫలహారం, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల పార్టీ అధ్యక్షులు శివవేణు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, వినుకొండ కృష్ణ,భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## న్యాయవాదిగా బోయినపల్లి రవి

- **సి ఏ ఓగా పదవి విరమణ, అనంతరం న్యాయవాదిగా బాధ్యతలు.**



**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి ):** గత38 సంవత్సరాలు పాటు న్యాయ దేవత సన్నిధిలో, వివిధ హోదాల్లో పనిచేసి, అనేక మందికి తనదైన శైలిలో సేవలు అందించి, జిల్లా కోర్టు ముఖ్య పాలనా అధికారిగా,పదవీ విరమణ చేసిన బోయినపల్లి రవి, మరల న్యాయవాదిగా గురువారం ప్రమాణస్వీకారం చేసినారు. తన రెండో ఇన్నింగ్స్ న్యాయవాదిగా ప్రారంభిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కోర్టు,న్యాయవాదులకు వారధిగా నా శక్తి కొలది సేవలందించానని, ఇప్పటినుండి నేను ఒక న్యాయవాదిగా,మీలో ఒకడిని,గతంలో మాదిరిగానే ఇప్పుడు ఎల్లప్పుడూ మీకు సహాయ సహకారాలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సత్తుపల్లి బార్ అసోసియేషన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లెపూలు వెంకటేశ్వరరావు, సెక్రెటరీ సాదు కృష్ణయ్య,సీనియర్ న్యాయవాదులు పిన్నమనేని జానకిరామారావు,బుజ్జి సాహెబ్,కృష్ణ ప్రసాద్, రామచంద్ర రెడ్డి,జిపి మేడా అజయ్ కుమార్, పెనుగొండ రమేష్ ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు.

## సెప్టెంబర్ 5వ తారీఖు సంత వేలం పాట.

- **ఆలయ సిబ్బంది.**



**కారేపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించి సంత వేలంపాట సెప్టెంబర్ 5వ తారీఖు నాడు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని ఆలయ సిబ్బంది గురువారం ఒక ప్రకటన తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించు సంత ఒక సంవత్సరం కాలం పరిమితి కొరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశానుసారం వచ్చే నెల సెప్టెంబర్ 5వ తారీఖు నాడు ఆలయ ప్రాంగణంలో గల సంత కల్యాణ మండపంలో బహిరంగ వేలంపాట నిర్వహించబడును. ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొను వారు ముందుగా 50వేల రూపాయలను ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలి వారు తెలిపారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి:అనుదీప్ దురిశెట్టి

- **వరద, వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**
- **అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**
- **రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్.**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు.అధికారులు సమన్వయంతో వర్షం,వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని,ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం,వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు,వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని,దీనికి సంబంధించి తహసీల్దార్లు,ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పొరేటర్ మేదరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

- **రాయగూడెనికి చెందిన 60 కుటుంబాలు చేరిక**
- **కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి.**



**నేలకొండపల్లి , ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి గురువారం చేరాయి.ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,రైతులకు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ,రూ. 500కే వంట గ్యాస్,ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు.రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు,కోసూరి సత్యనారాయణ, నాగరాజు,మధు,బోలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జడల చిత్రపటానికి ఘన నివాళులు






**కారేపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:** మలిదశ తెలంగాణ పోరాట యోధుడు సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి కి చెందిన టిఆర్ఎస్ నాయకులు జడల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మరణించినాడు. ఆయన దశదిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతావసభ నిర్వహించారు. ఈ సంతాప సభలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సంతాప సభలో వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ సాధన పోరాటంలో అలుపెరగని పోరాటం చేసి ఆనాటి ప్రభుత్వం వారు పెట్టిన కేసులలో జైలుకు కూడా వెళ్ళొచ్చాడు. తెలంగాణ సాధించటంలో ఆయన పాత్ర మరవలేనిదని కొనియాడారు, అలాంటి నాయకుని మనము కోల్పోవడం బాధాకరం ఆయన శారీరకంగా మన మధ్యలో లేకపోయినా ఆయన చేసిన త్యాగాలు ఆయన ఆశయాలను మనం ఏనాటికి మర్చిపోలేము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, భానోత్ రామ్మూర్తి నాయక్, బానోతు దేవల నాయక్, ఉన్నం వీరేందర్, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, కొండబోయిన నాగేశ్వరరావు, కే. నరేంద్ర, మేదర టోని, అడప పుల్లారావు, హనుమకొండ రమేష్, డోంకేనా రవీందర్, ఎస్.కె గౌసిద్దీన్, వై. ప్రకాష్,వై. జానకి, తేజ, అనీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నివాళులు

- నున్నా నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. 2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 25వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన రామకృష్ణ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ ఎం.ఎల్. మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి.వై.పుల్లయ్య మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్,పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టితో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. 25 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు.పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. మోడీ ఆర్డినెన్స్ తెచ్చి స్మార్ట్ మీటర్లు దేశంలో, రాష్ట్రంలో ఏర్పాటుచేసి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చాలని చూస్తున్నారని, దానిని ప్రజలంతా తిప్పికొడుతూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్, జిల్లా నాయకులు జానీమియా, శింగు నర్సింహారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, ఎం.ఎ.జబ్బార్, ఎస్.కె.వి.ఎ.మీరా,దొంగల తిరుపతిరావు,ఎస్.నవీన్‌రెడ్డి, పిన్నింటి రమ్య, కార్పొరేటర్లు యర్రా గోపి, బి.జి. క్లైమెంట్, సిపిఎం ఒకటవ పట్టణ, రెండవ పట్టణ, మూడవ పట్టణ కార్యదర్శులు ఎస్.కె.నాగుల్‌మీరా,బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు పోటు కళావతి,మేకల శ్రీనివాస్,సిహెచ్.సీతామహాలక్ష్మి , సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, వజినేపల్లి శ్రీనివాస్,సత్తెనపల్లి శ్రీనివాస్,చిన్న,సత్తెనపల్లి రాము, సిపిఐ ఎం.ఎల్.మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా

## ఎమ్మెల్యే రాగమయి

- బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో రేకుల కాలనీలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో,భారీ వరద నీరు చేరడంతో సుమారు 15 కుటుంబాల కుటుంబ సభ్యులు ఇబ్బంది పడ్డారు. గమనించిన సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆ కాలనీని పరిశీలించి బాధిత కుటుంబాలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోతట్టు ప్రాంతం అవ్వడం తో వరద నీరు వచ్చిందని, వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణంలో ఉన్నాయని, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బంది ఉండదని, ఎటువంటి నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులకు ఆదేశించారు. ఆమె వెంట చల్లగుండ్ల నరసింహారావు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కనుమతిరెడ్డి కేశవరెడ్డి కొప్పుల నరేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి , నాయకులు ఉన్నారు.

# కుసుమ హరినాద్ బాబా యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు

- గణనాధుని ఆశీస్సులతో మండల ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలి
- కుసుమహరనాథ బాబా యూత్ కమిటీ సభ్యులు తాటికొండ కిరణ్, పోట్ల ప్రవీణ్.



**తిరుమలాయపాలెం, ఆగస్టు 28, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కుసుమ హరినాథ్ బాబా యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకల కోసం మండపాలను అలంకరించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబా యూత్ కమిటీ సభ్యులు తాటికొండ కిరణ్, పోట్ల ప్రవీణ్ మాట్లాడుతూ వినాయక చవితి (గణేష్ చతుర్ధి) హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో ఒకటి. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడి పుట్టినరోజుగా దీనిని భావిస్తారు. ఈ పండుగ ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో, శుక్లపక్ష చతుర్ధి నాడు వస్తుంది. ఈ రోజున వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పూజలు, ప్రార్ధనలు చేస్తారు. ఈ పండుగ విఘ్నాలను తొలగించే దేవుడైన వినాయకుడిని పూజించడం ద్వారా కోరుకునే కార్యాలు జయమవుతాయని నమ్మకంతో జరుపుకుంటారు. మండల ప్రజల కోరుకునే కోరికలు నెరవేరి సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, రైతులు పాడిపంటలతో సస్యశ్యామలంగా తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోకినపల్లి పిచ్చయ్య, లింగంపల్లి వీరన్న, చేతినేని కిరణ్, బాదావత్ బాబు, ఈర్ల గోపి బాబా యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా గణపయ్యకు భక్తి శ్రద్ధలతో పూజలు

**కల్లూరు ఆగస్టు 28 ప్రజాజ్యోతి:** కల్లూరు మండల వ్యాప్తంగా గణేష్ విగ్రహాలు ఊరు రా సందడి నెలకొన్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కల్లూరు మండల పరిధిలోని అన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో భక్తులు సందడి చేస్తూ గణనాథుడి విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా పూజలను నిర్వహించారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పూజలు నిర్వహించేందుకు అనేక విధాలుగా తమ వంతుగా భక్తులు ఇంటిలో మట్టి గణపయ్యను నెలకొల్పి పిల్లలు పెద్దలు ఘనంగా పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా గతంలో సుందరంగా రంగుల రూపంలో కరిగిపోని ప్లాస్టిక్ తో రసాయన రంగులతో నిమజ్జనం చేయడంతో చెరువులు కుంటలు కలుషిత రహిత మట్టి విగ్రహాలతో పూజలు చేస్తూ అధికారుల సలహాలను అనుసరిస్తూ ఆయా వీధులలో మట్టి గణపయ్యను పూజించి ప్రకృతి పరంగా ఎటువంటి అనర్థాలను చోటుచేసుకోకుండా భక్తి సంప్రదాయాలకు నిలయంగా మండల వ్యాప్తంగా ప్రజలు సహకరించి మట్టి గణపయ్యను తయారు చేసుకొని పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కల్లూరు పోలీస్ శాఖ అనుమతుల తో గణపతి నవరాత్రుల సందర్భంగా మండపాలను ఏర్పాటు చేసిన కమిటీలకు డీజే నిర్వాహకులకు సమావేశాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాల దృష్టిలో ఉంచుకొని ఎక్కడ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా విద్యుత్ శాఖ అనుమతితోనూ విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రదేశాల అనుమతులతోనూ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని డీజే సౌండ్లను నివారించే దిశగా అధికారులు తగు చర్యలు చేపట్టడం కల్లూరు మండల వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలను సౌండ్ లను తగ్గించే ప్రక్రియను తగాదాలను నివారించే దిశగా ప్రణాళిక బద్దంగా ప్రజలకు అవగాహన కల్పించారు ఖమ్మం జిల్లా సిపి ఆదేశాలను కల్లూరు లో అమలు పరచడం అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నివారించడం వంటివి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో కమిటీ సభ్యులు రామడుగుల పురుషోత్తం, కంభంపాటి పుల్లాచారి, నాగేశ్వర చారి, కప్పల బంధం పడమర బజారు కమిటీ నిర్వాహకులు ఎర్రమల చెన్నారెడ్డి, కోటారెడ్డి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, రత్నాల రెడ్డి, కల్లూరు మండలం వ్యాప్తంగా ఆయా గ్రామాల వినాయక విగ్రహ దాతలు మరియు కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# గణనాధునికి పూజలు చేసిన కాంగ్రెస్ నేత అడపా అనిల్ చౌదరి



**తల్లాడ, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి ):** వినాయక చవితి పండగ పార్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా యువ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడపా అనిల్ చౌదరి నూతనకల్లు గ్రామంలో పలు మండపలు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాధుని కృప కటక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలియజేస్తూ గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్యాణపు వెంకటయ్య, పుల్లారావు, మదరావు, అప్పారావు, వీరబాబు, రామారావు, జంజు రాంబాబు, రమేష్. గోపరాజు పాల్గొన్నారు.

# మానసిక వ్యాధితో బాధపడుతూ బ్రిడ్జిపై నుండి దూకి యువకుడు ఆత్మహత్య

- గురువారం ఉదయం యువకుడు మృతదేహం లభ్యం



**తిరుమలాయపాం,ఆగస్టు28, ప్రజా జ్యోతి :** మానసిక వ్యాధితో బాధపడుతూ బ్రిడ్జిపై నుండి దూకి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు, మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, వీరారం గ్రామానికి చెందిన సిద్దముల. ఆదెమ్మ తన చిన్న కుమారుడు మునేష్ (25) మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని, తన పెద్ద కొడుకు, కోడలుతో కలిసి మంగళవారం సాయంత్రం సుమారు 09 గంటల సమయంలో వారి ఆటోలో చిలకోడుపాడు గ్రామంలో ఓ భూత వైద్యుడు వద్దకు తీసుకెళుతున్న క్రమంలో రాకాసి తండా బ్రిడ్జి సమీపానికి రాగానే రోడ్డుపై గుంతలు, బురద ఉన్నందున ఆటో నెమ్మదిగా వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా మునేష్ ఆటోలోనుండి కిందకు దూకి వెంటనే బ్రిడ్జిపై నుండి ఏటిలోకి దూకి ఆత్మహత్య కు పాల్పడినట్లు వారు తెలిపారు. కుటుంబ సభ్యులు యువకుడి ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నించిన రాత్రి సమయం కావడంతో అతడి ఆచూకీ లభించలేదు.! బుధవారం గ్రామస్తులతో కలిసి సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ఆ యువకుడి మృతదేహాన్ని గుర్తించలేకపోయారు. మరుసటి రోజు గురువారం ఉదయం మృతదేహం లభ్యం కావడంతో మృతుడి అన్నయ్య ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని కలిసిన జమాతే ఇస్లామీ హింద్ బృందం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్ ను జమాతే ఇస్లామీ హింద్ బృందం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలన్నీ అట్టడుగున ఉన్న పేదలందరికీ అందేటట్లు చూడాలని కోరారు.అంతేగాక మైనారిటీ గురుకుల విద్యాలయాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి 100% అడ్మిషన్స్ పూర్తి అయ్యేటట్లు చూడా లన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయటంలో జమాతే ఇస్లామీ హింద్ పూర్తి సహకారం అందిస్తుందన్నారు ఈ బృందంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా , ఉపాధ్యక్షులు అబ్దుల్ సమీ మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్ మరియు ఏజాస్ పాల్గొన్నారు.

## శ్రీ జయ విలాసని డెవలపర్స్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారులకు ఉత్తమ సేవలందిస్తున్న శ్రీ జయ విలాసని డెవలపర్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలతో ప్రారంభించి సంస్థ,వినియోగదారులకు ఎల్లప్పుడూ ఎటువంటి విఘ్నాలు లేకుండా నిత్యం సుఖసంతోషాలతో విరజిల్లాలని వారి జీవితాల్లో వినాయకుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటూ సంస్థ సీఎండి కుంచపు రాంబాబు ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా సంస్థను నమ్ముకుని సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకునే ప్రతి ఒక్క కుటుంబాలకు, వినియోగదారులకు దేవుని ఆశీస్సులు ఉండాలని అందరూ ఒక కుటుంబ సభ్యులుగా ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటా వేడుకగా జరపడం ఆనవాయితీ అని తెలిపి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. పూజా కార్యక్రమంలో సంస్థ మేనేజర్ ఖాజామియా, అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ రాజు, సంస్థ డైరెక్టర్స్ గాడిచర్ల రామారావు, రవి, నరసింహారావు, రమేష్, మనోజ్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నూతన ఓటర్ల ఫొటో జాబితా,పోలింగ్ కేంద్రాల ముసాయిదా విడుదల

- **అభ్యంతరాలుంటే ఆగస్టు 30 లోపు స్థానిక పంచాయతీ కార్యదర్శిలకు తెలియజేయండి :: ఎంపీడీఓ రూరావత్ రమాదేవి**



**బోనకల్,ఆగస్టు 28, (ప్రజా జ్యోతి):** గ్రామ ప ంచాయ తీ సాధారణ ఎన్నికలు 2025ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం గురువారం మండలములోని 22 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో,మండల పరిషత్ కార్యాలయం వద్ద వార్డులా వారీగా నూతన ఓటర్ల ఫొటో జాబితా ముసాయిదా,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను ఎంపీడీఓ రూరావత్ రమాదేవి ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు,ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యర్యములో గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుల నందు ప్రచురించారు,ప్రచురణ చేసిన ఫోటో ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలపై గ్రామ ప్రజలకు ఏ విధమైన అభ్యంతరములు ఉన్నట్లయితే ఆగస్టు 30,2025 లోపు సంబంధిత గ్రామ పంచాయతీల కార్యదర్శులకు లిఖిత పూర్వకముగా తెలియజేయాలని ఎంపీడీవో రమాదేవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి,కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **తహసీల్దార్ మద్దెల రమాదేవి.**



**బోనకల్,ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):** వచ్చే (4) నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలపడం జరిగిందనీ, కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తాహాసిల్దార్ మద్దెల రమాదేవి తెలిపారు,ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళరాదని తెలిపారు,వ్యవసాయ పనులకు గాని,చేపలు పట్టుటకు గానీ, పశువులు, గొర్రెలను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని, పాత ఇండ్లలో,కూలిపోయే ఇండ్లలో వారిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, వాగులు పరివాహక ప్రాంతాలైన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్ని గ్రామ ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని పత్రిక ప్రకటనలో ఆమె తెలిపారు,ఆయాగ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిస్థితులు గమనించాలని తెలియజేశారు.

## వరద ఉధృతి కల్వర్టు ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై

- **మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న సూచనలు.**




**బోనకల్, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):** బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.గురువారం ఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెళ్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు.ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు,అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు,అనంతరం చిన్నబిరవల్లి గ్రామం,పెద్దబిరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు,వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా ఏర్పాటు చేశారు,కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గు ముఖం పట్టే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న మండల ప్రజలకూ తెలిపారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి లాప్‌టాప్ పంపిణీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సామాజిక సేవలో భాగంగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినికి గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్న కుమారి ఉప్పు వాసంతి కి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాప్‌టాప్‌ను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేసి, చదువును ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. చేతన ఫౌండేషన్ ఈ దిశలో చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నం భోజనం కార్మికురాలు మృతి



**కల్లూరు ఆగస్టు 28 ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న కార్మికురాలు పరిగడుపు చిట్టెమ్మ (62 )గురువారం స్వగ్రామంలో అనారోగ్యంతో మృతి చెందింది .ఆమెకు భర్త కుమార్తెలు కుమారులు కలరు. ఆమె గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం ను తయారు చేస్తూ పాఠశాల విద్యార్థులకు వడ్డిస్తూ సేవలందించింది ఆమె గత రెండు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ వైద్యం పొందుతూ ఉంది గురువారం ఉదయం మృతి చెందింది ఆమె మృతి పట్ల ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ,సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు ,మాజీ ఎంపీపీ రాజేశ్వరి, లతోపాటు మధ్యాహ్న భోజన కార్మికులు అలివేలు, సుశీల, మారెమ్మ ,పంచాయతీ కార్మికులు రాజశేఖర్, గ్రామ దీపికల సంఘం నాయకురాలు కృష్ణవేణి లతోపాటు కాంగ్రెస్ నాయకులు ముత్తయ్య తదితరులు ఆమె భౌతిక దేహంను సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం కార్మికురాలుగా జిల్లా నాయకురాలుగా ఉంటూ సేవలందించిందని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు.

## ఉద్యమకారుడుకు పలువురు నాయకుల నివాళి




**కారేపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జడల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన జడల వెంకటేశ్వర్లు సంతాప సభలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, ఉద్యమకారుడు దిండిగాల రాజేందర్,వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు తో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు హాజరై జడల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూల మాలలేసి,అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వరదల కారణంగా కలకోట మత్స్యసహకార సంఘానికి తీవ్ర నష్టం

- **ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్యకారుల ఆవేదన.**

**బోనకల్,ఆగస్టు 28,(ప్రజాజ్యోతి):** మండలంలోని కలకోట గ్రామంలో 40 సంవత్సరాలుగా హరిజన మత్స్య పారిశ్రామిక సాహర సంఘం ఏర్పడింది,ఆనాటి ప్రభుత్వం వారు 203 మంది దళిత కుటుంబాలను మత్స్యకారులుగా సొసైటీ ఏర్పాటు చేసి చాపల వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్నారు,కానీ ఈ సంవత్సరం కొన్ని అనివార్య కారణాల వలన చెరువులో చేపలు పట్టుకోలేకపోయారు,పదేపదే అధిక వర్షాభావ పరిస్థితుల వలన వరదలు రావడం వలన చేపలు మొత్తం చెరువులో 100 టన్నుల చాపలు వలలు, జాలీలు,పడవలు వరదకు కొట్టుకుపోవడం జరిగింది, ఇలా జరగటం వలన 203 మంది కుటుంబాలు రెండు సంవత్సరాలు





చాపలు పెంపకమునకు పెట్టుబడి పెట్టడం జరిగింది ఈ వరదల వలన చాపలు కొట్టకపోవడం వలన అప్పు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది కావున అధికారులు ప్రభుత్వం వారు స్పందించి నష్టపోయిన మత్స్య కారులకు తగు న్యాయం చేయగలరని మత్స్యకారులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బలుగురి అచ్చయ్య సంఘ సెక్రెటరీ యంగల రవి కుమార్ ఉపాధ్యక్షుడు తోటపల్లి జాషువా డైరెక్టర్స్ ప్రభాకర్ సుందర్రావు దావీదు బాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

- సిపిఎం కార్యదర్శి తన్నీరు



**కల్లూరు ఆగస్టు 28 ప్రజాజ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జున రావ్ అన్నారు. గురువారం కల్లూరు అంబేద్కర్ నగర్లో ని ప్రజల ఆకాంక్ష మేరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్లోని అన్ని వీధులలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి మెరుగుపరిచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని, జంగిల్ తొలగింపు త్వరగా పూర్తిచేయాలని, గతంలో ప్రజలు డెంగ్యూ బారిన పడి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనాన్ని సృష్టించిన కల్లూరు అంబేద్కర్ నగర్ ను రక్షణ అధికారులు పరిశీలించి ఎటువంటి వ్యాధులు కలగకుండా దోమల నివారణకు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు, ప్రజల ఆరోగ్యాలకు ఎటువంటి హాని జరగకుండా ముందస్తుగానే ప్రణాళిక పరంగా అధికారులు చర్యలు చేపట్టాలని అంబేద్కర్ నగర్లో ఇంటింటికి మధ్య గ్యాప్ లేకుండా పోవడం జనసంచారం అధికంగా ఉండటం, కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ నగర్లో ప్రజలు నివసిస్తున్నారని తక్షణమే పారిశుద్ధ్య పనులను చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అన్నారు.పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలి కల్లూరు మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ కాలనీలో ఉన్న మురుగు కాల్వలు పూర్తిగా దెబ్బతిన్నాయి అని వాటిని వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని,డ్రైనేజీ లను నిర్మించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపై పారుతుందని అధికారులు స్పందిచి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లేని పక్షాన ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గంపల శ్రీనివాసరావు ,రామక్రిష్ణ,కోట దిలీప్,నల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే రామదాసు నాయక్.



**కారేపల్లి, ఆగస్టు 28, ప్రజా జ్యోతి:** గత మూడు రోజుల నుంచి మండలంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలు, మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. మండలంలో అధి క వర్షపాతం వల్ల ప్రజలు అత్యవసర పరిస్థితి ఉంటేనే బయటికి వెళ్లాలి. వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయెద్దు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి, ఇళ్లలో విద్యుత్ పై తగు జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామపంచాయతీ సెక్రటరీలు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు గ్రామ పరిస్థితిని గ్రామాల పరిధిలో ఉన్నటువంటి వాగులు వంకల చెరువుల పరిస్థితులను ఉన్నతాధికారుల కి సమాచారం అందించాలి మండల అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిలను పరిశీలిస్తూ ప్రజల క్షేమం కొరకు పనిచేయాలని సూచించారు.

## వరద బాధితులకు అండగా మధుబాబు

- పునరావాసం కల్పించి, వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన మధుబాబు యూత్ సభ్యులు



**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా వస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల యానాదుల కుటుంబాలు అకస్మాత్తుగా వరదలు రావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న గంగారం మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వరద ప్రవాహం కారణంగా కట్టుబట్టలతో రోడ్డుపై ఉండటంతో,వారికి ట్రాక్టర్ ఏర్పాటు చేసి,పునరావాస కేంద్రంగా పాఠశాలను ఏర్పాటు చేశారు. వారికి కావలసిన నిత్యవసర సరుకులు,కూరగాయలు, బట్టలు ఏర్పాటు చేసి, వారికి తోడుగా యూత్ సభ్యులను అందుబాటులో ఉంచారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంచేలా సకల సౌకర్యాలతో వారికి పునరావాసం ఏర్పాటు చేశారు. మధుబాబు మాట్లాడుతూ వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి నిర్మాణంలో ఉన్నాయని, వరదరావడంతో, సమస్తం కోల్పోయారని వారికి అండగా నేను ఉన్నానని అభయం ఇచ్చారు. ఈ విధంగా వారికి సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల 15 కుటుంబాలు సుమారు 50 మంది ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. వరద ప్రభావాన్ని స్థానిక ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, సెక్రెటరీ సురేష్‌రెడ్డి పరిశీలించారు. వరద బాధితుల పట్ల సేవలను చూసిన గ్రామస్తులు మధుమోహన్ రెడ్డికి మంచి నాయకుడు అని అభినందనలు తెలియజేశారు. యానాదులకు సేవ చేసిన వారిలోకోలగట్ల చెన్నకేశవరావు,కావేటి అప్పారావు,జల్లిపల్లి వాసుదేవరావు,బత్తుల నారాయణ,బండారు మారేష్,యామాల ముత్యాలరావు,ఎస్కే సుభాని,చిన్ని వెంకటేశ్వరరావు,కాలసాని నాగేశ్వరరావు,కోట శ్రీను, కొండపల్లి మహేష్,బెజవాడ మనోజ్,ఓకే చలమారావు, సోయం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేశారు.. నిర్మాణం మరిచారు

- నేలకొండపల్లిలో అనాధగా మిగిలిన ఎస్సీ బీసీ కాలనీ రోడ్డు
- నిత్యం నరకయాతన అనుభవిస్తున్న 13వ వార్డు ప్రజలు..







**నేలకొండపల్లి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ,బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన 13వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుమారు 30 లక్షల రూపాయలను 360 మీటర్లు విస్తీర్ణంతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించి వచ్చే వర్షాకాలం కల్లా రోడ్డు అందుబాటులోకి రావాలని స్పష్టంగా ప్రకటించినప్పటికీ పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వలన నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు రాకపోకలు సాగించడానికి నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణానికి ఇద్దరు కాంట్రాక్టర్లు టెండర్లు వేసినట్లు తెలిసింది ఒకరు లోకల్ కాగా మరొకరు నాన్ లోకల్ వ్యక్తులుగా తెలుస్తోంది.ఏప్రిల్ నెల నుండి నేటికీ రోడ్డు నిర్మాణం కాకపోవడంతో నిత్యం బురద మధ్య రాకపోకలు సాగించాల్సి వస్తుందని స్థానికులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిసింది అంటే రోడ్డు కాలువల జలమయం అవుతూ పాములు తేళ్లు విస్తృతంగా సంచరిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన నిధులను తక్షణమే ఖర్చు చేసి రోడ్డు నిర్మాణం చేయాలని పలువురు కోరుతున్నారు.

## సెప్టెంబర్ 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు అగ్ని వీర్ నియామక ర్యాలీ నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి.

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సెప్టెంబర్ 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు అగ్ని వీర్ నియామక ర్యాలీ చెన్నై తాంబరంలోని ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్ లో నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అగ్నిపథ్ భారత వైమానిక దళంలో క్లరికల్ /టెక్నికల్ క్యాడర్ లలో కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు అవివాహితులై ఉండాలని, ఇంటర్ పాస్ లేదా మూడు సంవత్సరాల డిప్లొమా ఇంజనీరింగ్ కోర్స్ ఉండాలని, ఎత్తు 152 సెంమీ ఉండాలని, వయస్సు 17 1/2 నుంచి 21 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు.సెప్టెంబర్ 5న తెలంగాణ మహిళా అభ్యర్థులకు సెలక్షన్స్ సెంటర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ తాంబరం చెన్నైలో అగ్ని వీర్ నియామక ర్యాలీ నిర్వహించడం జరుగు తుందని ఆసక్తిగల మహిళ అభ్యర్థులు https://ag-nipathvayu.cdac.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ లు సరఫరా కొరకు ఆగస్టు 31 లోపు టెండర్లు దాఖలు చేయాలి


- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఐదు డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ లు సరఫరా చేయడానికి ఆగస్టు 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సీల్డ్ కవర్ టెండర్లను ఆఫ్ లైన్ పద్ధతిన ఆగస్టు 31 సాయంత్రం 5 గంటల్లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని, 31 లోగా దాఖలైన టెండర్ లను సెప్టెంబర్ 1న మధ్యాహ్నం 3.00 గంటలకు ఫైనల్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాము కాటుకు చిన్నారి లోహిత మృతి

- తల్లి మౌనిక పరిస్థితి విషమం





**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి):** పాము కాటుకు ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాకల గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం పాకల గూడెం గ్రామానికి చెందిన గౌరగోపి,మౌనికల కుమార్తె లోహిత (5) బుధవారం రాత్రి భోజనాలు చేసి ఎప్పటిలాగానే అందరూ కలిసి నేలమీద పడుకున్నారు. మధ్య రాత్రి రెండు గంటల సమయంలో కట్లపాము ముందుగా చిన్నారిని కాటు వేసి, తరువాత తల్లి మౌనికను కాటు వేసింది. గమనించి వెంటనే పాముని చంపేసి, చిన్నారిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే చిన్నారి మృతి చెందింది. తల్లి పరిస్థితి విషమంగా ఉండటంతో, ఆమెను ఖమ్మం మెరుగైన వైద్యం కోసం తరలించారు. ఐదు సంవత్సరాలు చిన్నారి మృతి చెందడంతో పాకల గూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.